# బాధ్యుల్ని వెంటనే అరెస్టు చేయాలి

**సామాజిక ప్రజాస్వామ్యవాదుల సమాఖ్య చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్..**

**అగ్నిధారన్యూస్ సిద్దిపేట** నేడు సిద్దిపేటలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బీసీ కుల సంఘాల, దళిత, బహుజన, ప్రజాసంఘాల నాయకులు నాలుగు రోజుల క్రితం నాగర్ కర్నూల్ జిల్లాలోని కొమ్మెర గ్రామంలో జరిగిన ఘటనలో మృతి చెందిన పసికందుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక ప్రజాస్వామ్యవాదుల సమాఖ్య చైర్మన్ లిపోచబోయిన శ్రీహరి యాదవ్మాట్లాడుతూ నాలుగు రోజులైనా ఇప్పటివరకు కొమ్మెర గ్రామ సర్పంచ్ తో కూడిన కుల దురహంకార ముఠాని అరెస్టు చేయకుండా వారికి అనుకూలంగా విచారణ జరుపుతూ, బాధితులని నిందించేలా తప్పుడు కథనాలు సృష్టిస్తూ కేసులు నీరుగారిచే ప్రయత్నం చేస్తున్నారని నిరసించారు. ఇప్పటికైనా 24 గంటల్లోగా పసికందు మృతికి కారణమైన అగ్రకుల గుండాల్ని వెంటనే అరెస్టు చేసి హత్యా నేరం కింద విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి సత్వరమే న్యాయం జరిగేలా సామాజిక సామాజిక ప్రజాస్వామ్య శక్తులు ఐక్యమై దాడులు జరిగిన తర్వాత ఖండించడం కాకుండా దాడులు జరగకుండా ఎక్కడికక్కడ ప్రతిఘటించాలని రేవంతు నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన కాకుండా ఇదేవిధంగా కుల దురహంకార దాడులు చేస్తూ కులపాలనకొనసాగిస్తే రేవంత్ సర్కార్ని కూల్చడానికి కూడా వెనకాడొద్దని, దళిత బహుజనులు ఐక్యమై దళిత బహుజన ప్రజాస్వామిక శక్తులు అధికారంలో ఉంటేనే దాడులు దౌర్జన్యాలు లేని నిజమైన ప్రజాపాలన సాధ్యమవుతుందని అటువైపుగా




ప్రజల్ని సమాయత్తం చేయడానికి అందరూ ఐక్యమై నిర్దిష్ట కార్యాచరణకు పూను కోవాలని పిలుపునిచ్చారు. బహుజన గాయకుడు లిలిభీమసేనలి మాయా తో పుట్టినోన్ని మల్లెపువ్వుగా చేసే సాకలి బిడ్డల్ని చంపడం అనేది క్రూరమని ఈ క్రూరమైన ఘటనని ఖండించాలని ఈ ఘటనపై చోద్యం చూస్తూ కాలయాపన చేస్తున్న రేవంత్ సర్కారుపై నిప్పులు చెరిగారు. మరసం కవి రచయిత

**సిద్ధంకి యాదగిరి**

మాట్లాడుతూ ఈ అమానవీయ ఘటన ఇప్పటికీ కొనసాగుతున్న అగ్రకుల దురహంకార ఆధిపత్య వాదుల రాజ్యానికి నిదర్శనమని దీనికి వ్యతిరేకంగా మొత్తం సమాజం ఖండించాలని నిరుపేద సాకలి కుటుంబానికిఅండగా నిలబడి బాధితులకు న్యాయం చేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో లక్కరసు ప్రభాకర్ వర్మ, కంకటి నవీన్ గౌడ్, బత్తుల చంద్రం, మామిండ్ల అయిలయ్య, యాద నరేందర్ కొత్వాల్, భట్రాజు దయానందరాజు, బట్టు తిరుపతి, కంతుల ప్రకాష్, దరిపల్లి శ్రీనివాస్, బండారు నరసింహులు, తెల్జేరి శ్రీనివాస్, బొల్లు రాము, అడ్వకేట్ చింతల మల్లేష్ యాదవ్, కాముని నగేష్, మెట్ల శంకర్, కటికే శ్రీనివాస్, సత్తయ్య సార్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన



**అగ్ని ధార న్యూస్ గోదావరిఖని టౌన్ ఫిబ్రవరి: 26** రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధన పాటించాలని రామగుండం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని గురువారం స్థానిక బసంత్ నగర్ టోల్ ప్లాజా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని సూచించారు. అనంతరం పలు వాహనాలను తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, ఎస్ఐ ఎన్.రామరాజు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మేయర్ శ్రీనివాస్ కు.. కమాన్ పూర్ బీజేపీ నేతల.. "ఆత్మీయ సత్కారం"..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం జూలపల్లిలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ కు విచ్చేసిన కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ ను కలసి పెద్దపెల్లి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము ఆధ్వర్యంలో శాలువా కప్పి ఆత్మీయ సత్కారం (ఘనంగా సన్మానం) చేశారు. ఈ కసందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... కరీంనగర్లో చాలామంది కార్యకర్తల కష్టం వల్ల బండి సంజయ్ తెగువ వల్ల నేను మేయరు కావడం జరిగిందని, నాలాంటి సామాన్య కార్యకర్తకు ఇలాంటి పదవి ఒక బీజేపీలో మాత్రమే దక్కుతుందన్నారు. అలాగే కమాన్ పూర్ లో చాలా మహిమ గల ఆది వరహాస్వామిని త్వరలోనే దర్శించుకుంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, కమాన్ పూర్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు జంగ పల్లి అజయ్, మల్లరపు అరుణ్, కమాన్ పూర్ మండల బిజెపి ఉపాధ్యక్షులు బర్ల సదానందం, కొమ్ము శ్రీనివాస్, గొట్టే సంపత్, బర్ల రమేష్, బండ రాయలింగు,చొప్పరి రాజు, ఇరుగు రాల రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామానికి చెందిన జోగు రామాంజనేయులు దీక్షిత నూతన వధూవరులు ను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి గాయత్రి దేవి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, సాయి రెడ్డి, తిరుమల్ రెడ్డి, బి రాజ్ కుమార్, ఆర్టీసీ రవి, వార్డ్ నెంబర్ శ్రీను, జి లక్ష్మణ్, అంజి,

## సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

**కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మిక హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. గోదావరిఖని తిలక్‌నగర్‌లోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ కార్మిక సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటమే మార్గమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నాలుగు కొత్త బొగ్గు గనులను అభివృద్ధి చేసి ఉద్యోగ అవకాశాలు పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఓబీ డంపింగ్ పనులను సింగరేణి కార్మికులకే అప్పగించాలని, పాత బొగ్గు గనుల్లో షాఫ్ట్ నిర్మాణం చేపట్టి బొగ్గు ఉత్పత్తి పెంపునకు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో వెంటనే గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలని, లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి భవిష్యత్తు పరిరక్షణ కోసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో హెచ్ఎంఎస్ నాయకులు తిప్పారావు సారయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, ఏఐఫ్టీయూఎస్ నాయకులు జీఎల్బీకే రాములు, మేకల పోచమల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విప్లవ అభివందనలతో జీఎల్బీకేయూ (ఐఫ్టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ తెలిపారు.

## ఏఐటియూసీలో చేరిన కాంట్రాక్టు కార్మికులు

### సీఎస్పీ1 ఇంచార్జిగా కే. వెంకటేష్ నియామకం

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి సంస్థ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియూసీ నిరంతరం కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తెలిపారు. గురువారం ఆర్జీ1 ఏరియాలోని జీడీకే1 సీఎస్పీ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటి యూసీ)లో చేరగా వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాల జీవో ప్రకారం బి కేటగిరి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సి కేటగిరి వేతనాలు చెల్లించడం అన్యాయమని పేర్కొంటూ అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.674, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.760, స్కిల్డ్ కార్మికులకు రూ.893, హైలీ స్కిల్డ్ కార్మికులకు రూ.981, సెక్యూరిటీ గార్డులకు రూ.893 చెల్లించాల్సి ఉందన్నారు. ఈ అంశంపై యాజమాన్యంతో జరగనున్న సమావేశంలో ఏఐటియూసీ తరఫున చర్చించి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసీ ఆర్జీ1 అధ్యక్షుడు ఎం.ఏ. గౌస్ మాట్లాడుతూ సీఎస్పీ1లో పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన పనిముట్లు, భద్రతా పరికరాలు, బూట్లు, గ్లౌజులు అందించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎస్పీ1 కాంట్రాక్ట్ వర్కర్స్ ఏఐటియూసీ ఇంచార్జిగా కే. వెంకటేష్‌ను నియమించారు. కార్యక్రమంలో ఏఐటియూసీ ఆర్జీ1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు బి. సమ్మయ్య, జానిమియా తదితరులు పాల్గొనగా కాంట్రాక్టు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పార్టీలకు అతీతంగా నగరాభివృద్దే లక్ష్యం

**బీఆర్ఎస్ కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** పార్టీలకు అతీతంగా రామగుండం నగర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. గురువారం మేయర్ ఛాంబర్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లతో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు. నగర ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి వార్డు సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. రామగుండం శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నగర అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూరుస్తున్న నేపథ్యంలో, అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలన్నారు. ప్రస్తుతం సుమారు రూ.800 కోట్ల నిధులతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఆకారపు రేఖ (51వ డివిజన్), కర్క పద్మజ (55వ డివిజన్), తాళ్ల చిన్న రాజయ్య (20వ



డివిజన్), దారంగుల కుమార్ (28వ డివిజన్), నిమ్మరాజుల రజిని (29వ డివిజన్), బదావత్ నర్సమ్మ (26వ డివిజన్), బుర్ర శశికళ (15వ డివిజన్), మేకల శారద (60వ డివిజన్), మేకల సమ్మయ్య (58వ డివిజన్), రమ మందల (16వ డివిజన్), శ్యామణి ఆవుల (6వ డివిజన్) ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల ప్రవేశం

**పాల్గొన్న ఎనుముల తిరుపతిరెడ్డి.**
**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో నీ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అచ్చంపేట ఎంఎల్ఎ వంశీకృష్ణ, ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుంది అని వారు అన్నారు. గత ప్రభుత్వంలో చేయని పనులు ఇప్పుడు ప్రజా పాలనలో చేయడం జరుగుతుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్ , తహసిల్దార్ కార్తీక్ కుమార్ ,ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ శశిపాల్ రెడ్డి ,జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ,ఉప సర్పంచ్ బసన్మోని శ్రీను ముదిరాజ్ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు , ఇంటి యజమాని రాంపూర్ శ్రీను దంపతులను శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పునరుద్ధరణతో రైతులకు ఊరట

**పాలకుర్తిలో సాగునీటి సమస్యకు పరిష్కారం**

**అగ్ని ధార న్యూస్ ,(పాలకుర్తి):** మండలంలోని పాలకుర్తి గ్రామ ఉరి చెరువు పునరుద్ధరణ తో రైతులకు ఊరట లభించింది. చెరువులో నీరు లేక సాగు కార్యకలాపాలు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ వెంటనే స్పందించి అధికారులతో సమన్వయం చేశారు. సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్ఆర్ఎస్పీ) అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి కెనాల్ ద్వారా పాలకుర్తి చెరువుకు నీరు విడుదల చేయించేలా చర్యలు చేపట్టారు. దీంతో చెరువు నిండిపోగా, వందల ఎకరాల్లో సాగు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. రైతుల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ ఉరి చెరువు వద్దకు చేరుకుని పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో సాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాల కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువు నిండడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

## సీపీఐ తిరుపతి ఆశయాలను కొనసాగిద్దాం

**మాజీ కౌన్సిలర్‌కు ఘన నివాళులు**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** ప్రజా ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన మాజీ కౌన్సిలర్, ప్రజా ఉద్యమ నాయకుడు మార్కపురి తిరుపతి ఆశయాలను కొనసాగించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. మార్కపురి తిరుపతి 10వ వర్ధంతి సందర్భంగా ఎల్‌బీ నగర్‌లోని సీపీఐ జెండా స్థూపం వద్ద నిర్వహించిన స్మారక సభలో నాయకులు నివాళులర్పించారు. శాఖ కార్యదర్శి మార్కపురి సూర్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యుడు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కే. కనకరాజ్, యూనియన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తదితరులు హాజరై సీపీఐ తిరుపతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీ తరఫున కౌన్సిలర్‌గా ఎన్నికై ప్రజా వాణిని కార్పొరేషన్ సభలో వినిపించిన నాయకుడు సీపీఐ తిరుపతి అని కొనియాడారు. ప్రజా ఉద్యమాల్లో ఆయన చూపిన నిబద్ధత కారణంగా మార్కపురి తిరుపతి అనే పేరు సీపీఐ తిరుపతిగా మారి రామగుండం ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఎల్‌బీ నగర్‌లో నిర్మించనున్న సీపీఐ తిరుపతి స్మారక భవన్ ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా మారాలని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, శ్రేయోభిలాషులు సహకరించాలని పిలుపునిచ్చారు. 41వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికైన మార్కపురి సూర్య తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీపీఐ ప్రజా సంఘాల నాయకులు రేణిగుంట్ల ప్రీతం, తోడుపునూరి రమేష్, ఎం.ఏ. గౌస్, ఆరేపల్లి మానస్ కుమార్, పడాల కనకరాజు, జీదుల లక్ష్మీనారాయణ, రాణవేణి సుధీర్, ఆసాల నవీన్, తాళ్లపెల్లి సురేందర్, దుబాసి రేణుక, సాదుల శివ, మార్కపురి భగత్, తిలక్, జగన్, రొంటాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లపై 27న సమన్వయ సమావేశం

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రంజాన్ పండుగ ఏర్పాట్లపై ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ఈ సమావేశం రామగుండం శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అధ్యక్షతన నిర్వహించబడుతుందని వెల్లడించారు. రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై వివిధ శాఖలతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సింగరేణి ఆర్జీ1, ఆర్జీ2 ఏరియాల ప్రతినిధులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థల అధికారులు, ఎన్పీడీసీఎల్, పోలీస్ శాఖ ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు తప్పనిసరిగా హాజరుకావాలని కమిషనర్ కోరారు.

## నేడు మంత్రి డా. వివేక్ వెంకటస్వామి పర్యటన



**అగ్నిధార న్యూస్,( రామగుండం ):** రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ఈ నెల 27న జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పర్యటనలో భాగంగా ఉదయం 8 గంటలకు జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన గోనె పోచమల్లు కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించనున్నారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు చెన్నూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు మందమర్రి పట్టణానికి చెందిన ఇటీవల గాయపడిన జావిద్ ఖాన్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించనున్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు మందమర్రి మండలం పులిమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీలయ్య నివాసంలో నూతన వధూవరులు ఇందు, సాయి కిషోర్ నాయక్‌లను ఆశీర్వదించనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు సమాచారం.

